సీరియల్ కథ

# వసంతం వచ్చింది!!



★

* రచన : "శ్రీ కేశ్" *

(గత సంచిక తరువాయి)

'ఆపవోయ్, నీకు అసలే పెళ్ళికాలేదు. నాకు తెలుసు, మళ్ళీ ఇదో డోకా. పిగిలిపోయిన రికార్డు.' ఇక ఐదు ప్లన్ ఏడు పన్నెండు. అవునుకాని పందొమ్మిది అని అన్నావంటే....

'ఏముంది. ఇంకా మిగత ఏడుగురు పిల్లరు కారు' అని అతని వాక్యంను పూర్తిచేసాడు వసంత్.

'కరెక్ట్ అబ్బా ఎంతబాగా చెప్పారండి. వీడు ఉన్నాడు వెధవ. పేరుకి రిప్రజెంటేటివ్, ఏమిలేదు బుర్రలో.'

'అసలు మీకు తెలుసునా అని నాఉద్దేశ్యం.'

'ఓహో ఇదొక సమర్థింపు' అవును లేరా' అంటూ మాధవ్ అడిగాడు శ్రావన్ను,

'ఓ అయామ్ సారీ, వీరిని పరిచయం చేయలేదు కాదు. వసంత్ మీట్ మిస్టర్ మాధవ్. ఎం. కాం. ఇతను మన వాడే. ఆ మాధవ్ ఇతను వసంత్‌ది మా ఊరే. ఎం. ఏ. అయిందనిపించాడు. కాని లేదు' అంటు పరిచయం చేయించాడు.

అంతలో మాధవ్ టైమ్ చూచుకోని 'అరే శ్రావణ్, మన ఆఫీసరు ఇవ్వాళ ఏటో టూరుకు వెలుతున్నాడట, అతనితో అర్జంటుపనుంది. ఈ ఫైల్స్ ఇవ్వాలి. ప్లీజ్ ఆతని ఇల్లు చూపించరా!'

'సరే కాని వసంత్ ... '

'నాగురించి ఏమీ ఫర్వాలేదు. నేనొక్కడినే వెళ్ళగలను. నీవు ఇంటిపద్దనే ఉండు, నేను వస్తాను.'

'థాక్సండీ గుడ్ బై' అంటూ కరచలనముచేసి ఇద్దరు వెళ్ళారు

'గుడ్ బై' అని వసంత్ చేయిఊపి దశరథరావుగారి భవనంవైపు నడిచాడు.

* * *

'ఏమండీ దశరథరావుగారున్నారా' అంటూ అడుగు పెడ్తూ సోఫాలో కూర్చున్న వృద్ధురాలిని అడిగాడు వసంత్. సోఫాలోఉన్న ఆవృద్ధురాలు తలెత్తి చూచి 'ఓ ఉన్నాడు,

బపితావారి ...
ప్రత్యేక తయారింపులు
• సీఫోర్, • చూస్త్రీ,
• రావ్ టూ, • సెలెక్ట్ ఒన్
• దట్ సెలెక్షన్.

ఇవే మా ప్రత్యేక తయారింపులైన
జెట్టీలు - బనియన్లు.

—— తయారించువారు : ——
Phone : 22909
**BAPITHA KNITTERS**
Lakshmi Nagar, Tirupur - 638 602.

ఎవరుబాబు మీరు, తెలుగులో మాట్లాడుతున్నావు' అంటూ అడిగింది.

'నాపేరు వసంతండి' ఎంతో అణకువతో ఆతగాడు చెప్పాడు

'ఓహో, నీవేనా నాయనా నిన్ననే తమ్ముడు చెప్పాడు నీగురించి, ఏవో ముఖ్యపత్రాలను తెచ్చి ఇచ్చావుటగా, సంతోషం నాయనా....'

'థాంక్సండీ.'

'మీరు తెలుగువారటగా, బాబు మీదేవూరు.'

'వితలాపురం అండీ.'

'ఓహో, వితలాపురమా' అంటూ కొంచెం ఆలోచించి, 'ఆ జగన్నాథం తెలుసా బాబు'

'తెలీకేమండి, అతను మా మామయ్యనే,'

'సంతోషం బాబు. మీ మామయ్య, మా తమ్ముడూ స్నేహితులు సరేగాని బాబు దశరథం నిన్ను పైకి రమ్మన్నాడు, వెళ్ళుబాబు.'

'సరేనండి' అంటూ కృతజ్ఞతగా చేతులు జోడించి మెట్లెక్కుతూ నడిచాడు వసంత్.

'పిల్లవాడు బుద్ధిమంతుడిలా ఉన్నాడు. వినయం, విజ్ఞత. ఇంకా ఏమో లోలోన అనుకొంది. అంతలో ఏదో నిట్టూర్పువిడిచి తన జపంలో తాను మునిగిపోయింది.

'రంగా! అన్న సుకుమారమైన పిలుపు విని వసంత్ ఇదే రావుగారిగది కాబోలు అని గదితలుపులు మెల్లిగా తెరువగా....

'ఫూల్, ఇదేనటరా టీ నీమొహంపై పోసుకో' అని కోపంతో పల్లవి టీ విసరగా అది వసంత్‌పై పడి గుడ్డలు మరకలు అయినవి.

వసంత్ ఆ హఠాత్తు సంగటనకు చకితుడై అలానే పల్లవినిచూస్తు ఆమె ముఖారవిందాన్ని ఆస్వాదిస్తు, రెప్పవాల్చక చూస్తున్న వసంత్‌ను చూస్తు —

'ఓ సారి, ఆయామ్ రియల్లీ సారీ....ప్లీజ్. నెవర్ మైండిట్. అని పరీక్షగా వసంత్ మొఖంచూసి, ఓ మీరు. మీపేరు.'

అనేపలుకులతో ఇహ లోకానికివచ్చి సిగ్గుతో ముడుచుకొనిపోయి, 'నాపేరు వసంత్. మీనాన్నగారు రమ్మన్నారు.

'మీరు పూనావద్ద కలిసారుకదూ.'

'యస్' అని అతను అనగా పల్లవి అతను మాసిన గుడ్డలుచూసి —

'అయామ్ సారీనండి. మా రంగడనుకొని టీని పైకిసిరాను. అదిగో ఆస్టాండ్‌లో లుంగి ఉంది మార్చుకోండి. నేను మా డాడిది లాల్చి తెస్తాను. అని పల్లవి వెళ్ళింది.

వసంత్ 'ఏమిటో ఇది అంతా కల' అని అనుకుంటూ వెళ్ళి గుడ్డలు విడిచి అక్కడవేసి లుంగి కట్టుకొని అక్కడి సుందరపటాలను చూస్తు నిలబడ్డాడు.

లాల్చీతో పల్లవి లోనికిప్రవేశించి వసంత్‌యొక్క విశాలవక్షస్థలాన్నిచూసి లోలోన 'ఎంత అందగాడు' అని అనుకుంటూ ఎన్నడు చూడని మగవాళ్ళసౌందర్యం ఈనాడు ఇలా కనబడడంతో, ఇంకా అతని వంటిపైన ఉన్న నల్లని వెంట్రుకలనుచూస్తు అలాగే నిలుచున్న పల్లవిని కొంత తడవైన తదుపరి వసంత్ తిరిగిచూసి ఏకదీక్షగా తననే చూస్తున్న ఆమెనుచూసి కొంత సిగ్గుతో ఆమె చేతిలోని లాల్చీని అందుకున్నాడు. అతని కరస్పర్శతో కొంత ఉలిక్కిపడి వెనుతిరిగింది పల్లవి.

'హాల్లో వసంత్, రంగన్నా మూడు కాపీ పట్టా.'

'ఎందుకు నాన్న నేనే తీసుకొస్తాను. ఇదుగో రంగన్న కాఫీ ఈ వసంత్‌గారిపై ........' అంటూ సిగ్గుతో పోయింది.

'వెల్, నాకన్నముందే సత్కారం అయిందన్నమాట. ఆ టీ రంగన్న చేసింది కాదమ్మ. మళ్లి చేసింది కావచ్చు. అయిన నీవే తేపో....' అంటూ 'ఆ వసంత్ మీరు ఏమి అనుకోకండి' అన్నారు దశరథరావుగారు.

(సశేషం)

Edited and Published by A. N. Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras-600 079
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.